# ఆడబిడ్డలకు సర్కారు సారె

- నేటి నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు
- 10 రంగులు, 195 డిజైన్లు
- సిరిసిల్ల, పోచంపల్లి నేత కార్మికులతో తయారీ
- మొత్తం 2,64,240 మంది మహిళలు అర్హులు
- రేకులతండాలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, నెల్లికుదురులో ఎమ్మెల్యే శంకర్‌నాయక్..



గోదాములో భద్రపరిచిన బతుకమ్మ చీరెలు

మహబూబాబాద్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): ఏటా బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర సర్కారు ఆడబిడ్డలకు కానుకగా సారె అందిస్తున్నది. అన్ని మతాల పండుగలను సమానంగా చూస్తున్న ప్రభుత్వం రంజాన్ పండుగకు ముస్లింలకు, క్రిస్మస్ పండుగకు క్రిస్టియన్లకు గిఫ్ట్‌ప్యాక్‌లు, బతుకమ్మ పండుగకు తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తూ ప్రజల సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తున్నది. ఈ సారి 10 రంగులు, 195 డిజైన్లలో నాణ్యతతో తయారు చేసిన చీరెలను బుధవారం నుంచి పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వం నుంచి వచ్చిన చీరెలను వెంటనే వివిధ మండలాలకు కేటాయిస్తున్నారు. జిల్లాలో 2,64,240 మంది ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాలో 2,64,240 మంది మహిళలను అర్హులుగా గుర్తించగా, వారందరికీ పంపిణీ చేసేలా జిల్లాకు చీరెలు చేరాయి. వచ్చిన చీరెలను తొర్రూరు, మరిపెడ, కురవి, గూడూరు, డోర్నకల్ తదితర మండలాల్లో భద్రపరిచారు. 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు అందజేయనున్నారు. మండలాల వారీగా అర్హులు వివరాలు ఇలా ఉన్నాయి. బయ్యారం మండలంలో 15,803, డోర్నకల్ మండలంలో 17,815, గంగారం మండలంలో 3,775, గార్ల మండలంలో 12,350, గూడూరు మండలంలో 19,729, కేసముద్రం మండలంలో 25,038, కొత్తగూడ మండలంలో 9,578, కురవి మండలంలో 22,686, మహబూబాబాద్ మండలంలో 35,887, చిన్నగూడూరు మండలంలో 5,359, దంతాలపల్లి మండలంలో 10,867, మరిపెడ మండలంలో 23,379, నర్సింహులపేట మండలంలో 9,668, నెల్లికుదురు మండలంలో 17,871, పెద్దవంగర మండలంలో 10,068, తొర్రూరు మండలంలో 24,367 మొత్తం 2,64,240 మంది మహిళలకు ఈ ఏడాది బతుకమ్మ చీరెలు పంపిణీ చేయనున్నారు.

బతుకమ్మ చీరెల నాణ్యత, పంపిణీపై సర్కారు మహిళల నుంచి అధికారుల వరకు అభిప్రాయాలు సేకరించింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సారి మరింత ఆకర్షణీయంగా రంగురంగుల డిజైన్లతో చీరెలను తయారు చేయించింది. ఎలాంటి లోపాలు లేకుండా మరింత మన్నికతో కూడిన చీరెలను నేతన్నలతో నేయించారు. సరికొత్త రంగుల చీరెలను సిద్ధం చేస్తున్నారు. బుట్టాలు, ఝరీతో చీరెలను తయారు చేశారు. వీటి ప్యాకింగ్‌ను కూడా సుందరంగా రూపొందించారు.

### నేటి నుంచి పంపిణీ చేస్తాం..

జిల్లాలో ప్రతిఏటా సద్దుల బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు ప్రభుత్వం బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నది. ఇందులో భాగంగా ఈ ఏడాది 2,64,240 చీరెలను పంపిణీ చేయాలని నిర్ణయించాం. జిల్లాలో నేటి నుంచి చీరెలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. సీరోలు మండలం రేకులతండాలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ నెల్లికుదురు మండలంలో ప్రారంభించనున్నారు.

– గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా అధికారి సన్యాసయ్య



పట్టుకున్న కలప, నిందితులను చూపుతున్న ఫారెస్టు అధికారులు

## తునికి దుంగల పట్టివేత

గూడూరు, అక్టోబర్ 3 : అక్రమంగా తరలిస్తున్న తునిక దుంగలను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్వో సురేశ్ మంగళవారం తెలిపారు. ఎఫ్ఆర్వో కథనం ప్రకారం.. మండలంలోని దొరవారి తిమ్మాపురం గ్రామానికి చెందిన పిడబోయిన రాకేశ్, పూనెం సారయ్య, పిడబోయిన విజయ్‌కుమార్ కార్లాయి అటవీ ప్రాంతం నుంచి సోమవారం తెల్లవారు జామున ట్రాక్టర్‌లో రూ.లక్షా మూడు వేల విలువైన తునికి దుంగలను తరలిస్తుండగా అటవీశాఖ సిబ్బంది పట్టుకున్నారు. నిందితులు, ట్రాక్టర్‌ను అటవీశాఖ కార్యాలయానికి తరలించి వారి కేసు నమోదు చేశారు. ఎఫ్ఎస్వో శ్రీనివాస్, జగ్గయ్య, ఎఫ్‌బీవోలు మోహన్, కార్తీక్, మొగిలయ్య, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నట్లు ఎఫ్ఆర్వో తెలిపారు.

## వ్యక్తి మృతిపై పోలీసుల విచారణ

డోర్నకల్, అక్టోబర్ 3: అమ్మపాలెం గ్రామానికి చెందిన గాదె నవీన్ (33) గత సోమవారం పాత డోర్నకల్‌లో ఓ ఇంట్లో కత్తిపోట్లతో గాయాలై దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయంపై డీఎస్పీ సత్య నారాయణ మంగళవారం పాత డోర్నకల్‌లో ఘటన జరిగిన ఇంట్లో ఆధారాలు సేకరించారు. స్థానికులను ఆరా తీశారు. ఆయన వెంట డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు, మహబూబాబాద్ రూరల్ సీఐ రమేశ్, ఎస్సై ఝాన్సీ, ఏఎస్సై కోటేశ్వరావు, కానిస్టేబుల్స్ సైదులు, పాషా, జావీద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారం
- సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి
- డివిజన్ కేంద్రంలో వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం



ప్రతిపక్షాల ఫేక్ న్యూస్‌ను ప్రొజెక్టర్ ద్వారా సోషల్ మీడియా వారియర్స్‌కు చూపిస్తున్న వై సతీశ్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 3: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టడంలో సోషల్ మీడియా వారియర్స్ కృషి చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్‌లో నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, విశిష్ట అతిథిగా రెడ్కో చైర్మన్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కొన్ని తండాలు, గ్రామాల్లో వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరికే ఓటు వేయాలని తీర్మానం చేసుకున్నారని తెలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టడంలో ముందుండాలన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని ప్రతి ఇంటా ప్రచారం చేయాలన్నారు. రానున్న రెండు నెలలు సోషల్ మీడియా వారియర్స్ కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే సోషల్ మీడియా వారియర్స్‌ను సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటానని, యువతపై వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.

### అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలి : సతీశ్‌రెడ్డి

తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర అభివృద్ధికి సహకరించని కాంగ్రెస్, నిధులు కేటాయించని బీజేపీలు అస త్య ప్రచారాలతో ప్రజలను నమ్మించి ఓటర్లను మభ్యపెట్టాలని చూస్తున్నాయని, ఆయా పార్టీలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సోషల్ మీడియా వారియర్స్‌కు సతీశ్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీ బ్రేకింగ్ న్యూస్ అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తూ వారికి అవగాహన కల్పించారు. అలాగే ఇతర పత్రికలు, చానల్స్ జరిగిన సంఘటనకు విరుద్ధంగా ప్రచురిస్తున్నాయని, అసత్య ప్రచారాలాను తిప్పి కొడుతూనే, ఫేక్ న్యూస్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు నెలలు కష్టపడాలని, ఎన్నికల అనంతరం వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, రాజేశ్ నాయక్, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, సర్పంచులు కోతి రేణుకా రాములు, ఎర్రబెల్లి శరత్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రంగు రమేశ్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎండీ హఫీజ్, కడియం యువసేన స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌ఘఢ్, రఘునాథపల్లి, వేలేరు మండలాల అధ్యక్షులు జీడీ ప్రసాద్, ఇల్లందుల విజయ్, వడ్లకొండ శివప్రసాద్, నర్సింహ, అనుదీప్, కడియం యువసేన ప్రధాన కార్యదర్శి సొదరపల్లి సంపత్‌రాజ్, ఉపాధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, బూర్ల రాజు, కట్ల అఖిల్, కొర్రె వెంకటేశ్ నాయక్, మేకల శ్రీకాంత్, గొరిగె రాజు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, MOHAMMED AMMAR HUSSAIN (Old Name), R/o. H.No. 11-29-21, Deshaipet Road, Near Filter Bed, Warangal-506002, Here by I declare that, I have Changed my name to MOHAMMED AMMAAR HUSSAIN (New Name). NTW-0303

**CHANGE OF NAME**
I, CHALAMALLA RAJU, S/o. CHALAMALLA SRINIVAS, My Son's name previously entered in records as CH. SAI RAKSHITH instead of SAI RAKSHIT REDDY CHALAMALLA and residing at H.No. 1-187, Edullapally, Near Hanuman Temple, Yedullapally, Warangal-506135, T.S., India. and solemnly declare.

**CHANGE OF NAME**
★I, MAMTHA BHATTAD (Old Name), W/o. NAVAL KISHOR BHATTAD, R/o. Villa No. 62, Ramky Enclave, Station Road, Warangal Dist.-506002, T.S., have Changed my name as MAMATHA BHATTAD (New Name) W/o. NAVAL KISHOR BHATTAD. NTW-00

**RENT**
★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

**WANTED**
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164. NTW-315335

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

**CHAITANYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**
(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Kazipet, Hyderabad Highway, Rampur (V), Kazipet (M), Hanumakonda (TS) – 506 151
Email : cipswarangal2007@gmail.com Cell No. 9246895795, 9246895798

NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024

| Course | Branch | Total Intake | Category "B" Seats | EAMCET Code / PGECET Code |
|---|---|---|---|---|
| B.Pharmacy | B.Pharmacy | 100 | 30 | CIPH |
| M.Pharmacy | 1. Pharmaceutics | 15 | 04 | CIPH1 |
| | 2. Pharmaceutical Analysis | 15 | 04 | CIPH1 |
| | 3. Drug Regulatory Affairs | 15 | 04 | CIPH1 |
| | 4. Industrial Pharmacy | 15 | 04 | CIPH1 |

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- Secretary & Correspondent